ఈయన 1948లో మొదటిసారి ఎన్నికలలో పోటీచేసి మిషిగన్ నియోజకవర్గం నుంచి ప్రతినిధుల సభకు ఎన్నికైనారు అంతకుముందు ఐదాలాలంగా అక్కడ గెలుస్తున్న "ఏకాకివాది" నాయకుని ఓడించారు. అంతర్జాతీయ వ్యవహారాలలో అమెరికా బాధ్యతాయుతమైన పాత్ర నిర్వహించాలని చెప్పే ఈయనకేంతో అనుకూలించింది. అప్పటి నుంచి 12 సార్లు మళ్ళీమళ్ళీ ఆ పదవికి ఎన్నిక అవుతూ వచ్చారు. ఏ ఒక్కసారికాని ఆయనకు 60 శాతానికి తక్కువ వోట్లు రాలేదు

శ్రీ నిక్సన్ గతసంవత్సరం ఈయనను వైస్-ప్రెసిడెంటు పదవికి నామినేట్ చేసే సప్పుడు ఇలా అన్నారు "ఇప్పుడు నేను నిర్వహిస్తున్న ఈ బృహత్తర పదవి బాధ్యతలు రేపెప్పుడు నా అయన చేతికి వెళ్ళితే మనదేశ నాయకత్వం సురక్షితమైన వారిచేతిలో ఉన్నదని మనం అందరం అనుకోగలమనిపిస్తోంది"

శ్రీ ఫోర్డ్ శ్రీ నిక్సన్ నుంచి పదవి స్వీకరించడానికి సిద్ధపడుతూ ఇలా అన్నారు. "ఇంతక్లిష్ట పరిస్థితిని విజ్ఞతతో మన పరిస్థితిని వేనోళ్ళనూ ఎదుర్కొనలేదు' అయన శ్రీ నిక్సన్‌ని గొప్పగా పొగుడుతూ "అమెరికా ప్రెసిడెంటు తన దేశంకోసం మహోన్నతమైనదని చెప్పగల త్యాగాలలో ఒకటి మన అందరికోసం తన ఈ రాజీనామా నిర్ణయం ద్వారా చేశారు" అని అయన శ్రీ నిక్సన్ తాను రాజీనామా చేయనున్నట్టు ప్రకటించగానే అన్నారు

ఇండివ ప్రపంచయుద్ధం తరువాత జాతీయ జాతిగా మార్చివేసిందని శ్రీ ఫోర్డ్ పలుమారు "మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా మన పలకుబడివల్లనూ మన సూత్రాలవల్లనూ అమెరికా ఒక ప్రపంచ శక్తిగా ఉండకతప్పదు శాంతికోసం కృషి చేసి, దానిని నిలబెట్టడానికి, వెనుక చిక్కి ఉన్న దేశాలకు సహాయపడటానికి వనరులు చేసేందుకు అలా ఉండకతప్పదు"అని శ్రీ ఫోర్డ్ అన్నారు.

శ్రీ ఫోర్డ్ వయస్సు ఇప్పుడు 61 సంవత్సరాలు 1978 లో వైస్ - ప్రెసిడెంట్‌గా నామినేట్ చేయబడటంతో ఆయన పేరులోకివచ్చారు.ఆయన అంతకు ముందూ ఇప్ప

కంపెనీ కార్యదర్శుల వృత్తి అభివృద్ధి అవకాశాలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అభిభాషణ

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11

పరిశ్రమల అభివృద్ధితోబాటు, వివిధ వ్యాపారాలు పెంపొందుతున్న దృష్ట్యా కంపెనీ కార్యదర్శులనే కొత్తవృత్తిత్వరగా వృద్ధి పొందవలసిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఎన్ భగవాన్‌దాస్ నిన్న ఇక్కడ అన్నారు.

కంపెనీ సెక్రటరీల హైదరాబాద్ ప్రాంతీయ సంస్థను ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

కంపెనీ కార్యదర్శుల సంస్థ ఏర్పడిన ఆరు సంవత్సరాల కాలంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని శ్రీ భగవాన్‌దాస్ అన్నారు.

ఇరవై ఐదులక్షలకు పైబడిన పెట్టుబడి ఉండే ప్రతిఅసోసియేటెడ్ స్టాక్ కంపెనీకు, జీతభత్యాలపై పనిచేసే, తగిన విద్యాయోగ్యతలు కలిగిన కంపెనీ సెక్రటరీ ఉండాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంపట్ల ఆయన హర్షం ప్రకటించారు.

కంపెనీ సెక్రటరీల విషయంలో "స్పెషలిస్టులు" "జనరలిస్టులు" అనే వివాదం అనవసరంగా తలెత్తినదని, ఇది ఖండించతగిన పరిణామమని ఆయన అన్నారు

నిత్యం, కంపెనీ పాలనలో కొత్త కొత్త సమస్యలు ఎదురవుతూ ఉన్న సమయంలో సామర్థ్యం, విజ్ఞాయితీ ఉన్నకంపెనీ కార్యదర్శులకుఉజ్వలభవిష్యత్తు ఉందని ఆయన అన్నారు.

కంపెనీ కార్యదర్శుల కేంద్ర సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎల్. ఆర్. పురి సభకు అధ్యక్షత వహించారు

సంస్థ మాజీ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణన్, సంస్థ స్థానికశాఖ డి.ఎస్ ఏమ్ వి ప్రసాద్‌రావు స్వాగతం చెప్పారు.

శ్రీ పి. పార్థసంద్రరావు వందన సమర్పణ చేసారు.

ఎక్సైజ్ కంట్రాక్టర్లకు హెచ్చుగా తాటిచెట్లు కేటాయించాలని విజ్ఞప్తి

మహబూబ్‌నగర్ ఆగస్టు 11

(ఆంధ్రభూమి విలేకరి)

ఎక్సైజ్ కంట్రాక్టర్లకు ఎక్కువ మొత్తంలో తాటి చెట్లను కేటాయించాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎక్సైజ్ కాంట్రాక్టర్ల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం ఇటీవల ఇక్కడ విధాన పరిషత్తు మాజీ సభ్యుడు శ్రీ బి లింగయ్య అధ్యక్షత సమావేశమై పై విధంగా విజ్ఞప్తి చేసింది.

సరిపోను తాటి చెట్లను కాంట్రాక్టర్లకు కేటాయించక పోవడం వలనే కల్లు ఖరు గుతున్నదని ఈ సంఘం అభిప్రాయ పడినది.

కాంట్రాక్టరకు చిక్కులను కలిగించే చట్టాలను రద్దుచేయాలని కూడా ఈసంఘం కోరింది.

సమావేశానికి దాదాపు ఐదు వందల మంది సభ్యులు హాజరయ్యారు.

ఈజిప్షియన్ గ్రామంలో సబ్బుబిళ్ళకోసం సమ్మర్దంలో ఇద్దరిమృతి

కైరో ఆగస్టు 11 (రాయిటర్)

ఈజిప్టులో ఈ రోజులో దొరకడం దుర్లభంగా ఉన్న సబ్బుబిళ్ల కోసం జనం ఎగబడిన సమ్మర్దంలో ఒక దుకాణదారు అతడి కొడుకు మరణించారు

ఎగువ ఈజిప్టులోని రాజీక్‌లో ఈసంఘటన జరిగింది.

దుకాణానికి సబ్బులు వచ్చాయని తెలియగానే గ్రామ ప్రజలందరు వాటికోసం ఎగబడారు మొదట దొరుకు తీరినవారు కాని ఇంతలోనే సరకు అయిపోయిందని, ఇంకొకటి ఉందని తెలియగానే జనం తోసుకొని ముందుకు వచ్చారు. తత్ఫలితం కొట్లాట జరిగింది దుకాణం యజమానీ, అతడి కొడుకూ మరణించారు.

అల్‌అహ్రామ్ పత్రిక ఈ సంఘటన గురించి ప్రకటించింది.

క్రిందటి యేడాది పశ్చిమాసియాయుద్ధం తర్వాత ఈజిప్టులో వినియోగ వస్తువుల ధరలు బాగా పెరిగిపోయాయి కొన్ని మార్కెట్ నుండి పూర్తిగా అదృశ్యమైనాయి. బ్లాక్‌మార్కెట్ ధరలు చెల్లిస్తేనే గాని అవి దొరకడంలేదు. కనీసం మూడు సార్లు ప్రభుత్వం ధరల్ని అదుపులో పెట్టడానికి ప్రయత్నించింది.

యుద్ధం తర్వాత, ధరలు 30 శాతం పెంగాయని అధికనిపుణులు చెపుతున్నారు.

విద్యుదుత్పాదన యంత్రాల తయారీ కర్మాగారం

హైదరాబాదు ఆగస్టు11

విద్యుదుత్పాదక యంత్రాలను తయారు చేయడం కోసం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థకు కేంద్ర ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసింది కొత్తకర్మాగారంలో 260 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి

కన్నాల వెంకటేశ్వర ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపన

నుంథెన, ఆగస్టు 11

కన్నాల శ్రీ వెంకటేశ్వర ఆలయంలో దర్శకర్తల సమావేశము శ్రీ గట్ల జనార్దన రెడ్డి అధ్యక్షతన జరిగినది.

ఆలయంలో వీలైనంత త్వరగా నూతన విగ్రహ ప్రతిష్ఠ చేసి అర్ధ మండప నిర్మాణం, ధ్వజ స్తంభము స్థాపన చేయుటకై సమావేశం తీర్మానించినది.

దేవాలయము వరకు రోడ్డు నిర్మాణము చేయించిన గ్రామ సర్పంచ్ శ్రీ ఎం. బాపనరెడ్డిని అభినందించారు.

జ్యోతిషం, మంత్రశాస్త్రం

ద్వారా రోగములు సరిచేయబడును. మీ భవిష్యత్తు జ్యోతిషం ద్వారా సరిగా చెప్పబడును. వ్యాధులు కష్టాలు తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మిత్రత్వానికి ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు మొదలగు వాటికి సరైన సలహా పొందండి స్త్రీలకు ప్రత్యేక వసతులు వేళలు ఉ॥ 8.00 నుండి 12.00సా॥ 4.00 నుండి 8.00 గం॥వరకు సంప్రదించండి

ఆర్. శక్తివాలా

నాంపల్లి రైల్వేస్టేషన్‌వద్ద హైదరాబాద్ (ఫోన్ 53497)

(Khan & Sons)

కనిపించుట లేదు

[illegible] 18 [illegible] 5'6" [illegible] ధరించినాడు, 25.7.74న తేదీ నుండి కనిపించుట లేదు ఈ [illegible] ఆచూకీ తెలిసినవారికి ఇవ్వబడును రు 116/-లు బహుమతిగా ఇవ్వబడును

పెద్దబుడి నిన్ను అర్థం చేసుకొనలేనందుకు నేను చింతిస్తున్నాను [illegible] గురించి తెలిసినవారు దయచేసి మాకు సమాచారం ఇవ్వగలరు నీ తండ్రిని బతికించుకొనవలసిన నువు వెంటనే తిరిగి రావలెను లేని పక్షములో కారు [illegible]

మీ అన్నయ్య

బెల్లం సుబ్బారావు

హైదరాబాదు ఫోను నెం: 71880

గబ్బాల ఫోను నెం: 71

ఆర్-5464

కాశ్మీర్ సమస్య పరిష్కార యత్నంలో పాక్ ప్రమేయం అవసరమని మసూదీ వాదన

శ్రీనగర్, ఆగస్టు 10 (పి టి ఐ)

కాశ్మీర్‌లోని ప్రముఖ రాజకీయ నాయకుడు, బాలా సంవత్సరాలపాటు శ్రీ షేక్ అబులాతో సహవాసడు శ్రీ మౌలానా మహమ్మద్ సయీద్ మసూదీ మొన్న పతిపతినిధులతో మాటాడుతూ కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం భారత, పాకిస్తాన్ కాశ్మీర్‌లుకలసి చర్చించిన తదుపరి మాత్రమే ఏర్పడగలదని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. కాశ్మీర్ విషయమై పెలిసైట్ జరగాలనే వాదాన్ని గద్దుచేయాలన్నా భారత, పాకిస్తాన్, కాశ్మీర్‌కలసి చర్చించి ఒక నిర్ణయానికి రావలసిందేనని ఆయన అన్నారు

కేంద్రప్రభుత్వంతో షేక్ అబ్దుల్లా చర్చలలో తీసుకున్న నిర్ణయాలను ప్రజలు ఆమోదించే పక్షంలో మీరే మంత్రులని ఒకవిలేకరి ప్రశ్నించగా ఆయన జవాబిస్తూ ఓటిదిద్వారా ఆమోదాన్ని పొందడం వల్ల ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు

గెండర్‌బాల్ వద్ద జరిగిన సభలో శ్రీ మసూదీ తనపై వచ్చిన విమర్శకు జవాబివ్వాలని ప్రయత్నించగా శ్రీ షేక్ అబ్దులా అందుకు అవకాశం లేకుండా చేశారని, మసూదీ ప్రసంగాన్ని వినడానికి ప్రజలు ఇష్టపడడం లేదని శ్రీ షేక్ అబ్దుల్లా అన్నారని ఆయన చెప్పారు.

బేగ్ అస్వస్థతవల్ల చర్చలకు అంతరాయం

ఫైటసెట్ ఫండ్ అధ్యక్షుడు శ్రీ మిర్జా అఫ్జల్ బేగ్ నిన్న ఉదయం ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు.

ఢిల్లీలో ప్రధాని పతినిధి శ్రీ పి పార్థసారథితో కాశ్మీర్ సమస్యలపై సంప్రదింపులు జరుపుతున్న సమయంలో ఆయన అస్వస్థులైనారు

శ్రీ బేగ్‌కు ఢిల్లీలో మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స చేశారు. మరికొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా ఇవ్వడంపై ఆయన ఇక్కడికి వచ్చారు. చష్మాషాహిలోని యాత్రికేంద్రంవద్ద ఆయన కొద్ది రోజులు విశ్రాంతి తీసుకుంటారు.

శ్రీ షేక్ అబ్దులా ప్లెబిసైట్ ఫండ్‌కు చెందిన అగ్ర నాయకులు విమానాశ్రయం వద్ద శ్రీ బేగ్‌ను కలుసుకున్నారు.

కొద్ది రోజులపాటు శ్రీ బేగ్ ఏ కార్యక్రమాలలోనూ పాల్గొనే ఏర్పాటు లేదు

పనికిరాని రబ్బరు వస్తువులతో పైర్లు ట్యూబుల తయారీ

న్యూఢిల్లి, ఆగస్టు 11 (పి టి ఐ)

పనికిరాకుండా పోయిన రబ్బరు వస్తువులను కరిగించి మరల కొత్తగా జార్లు, ట్యూబులు, కారులో బళ్ళకింద వేసుకొనే రబ్బరు దాపలు, బ్యాటరీ కవచెయినరు తయారు చేయడానికి ఉపయోగించే పద్ధతిని పూనాలోని వేపనల్ కెమికల్ లేబరేటరీ కనుగొన్నది.

స్థానికంగా లభించే పనికిరాని రబ్బరు వస్తువులతోనే పైవస్తువులన్నింటినీ తయారు చేసే పద్ధతిని పై లేబరేటరీ కనుగొన్నదని శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా మండలి ప్రకటన తెలియజేసింది.

ఇడిక్కి జిల్లాలో పర్వత పార్శ్వాలు కూలడంపై నిపుణుల దర్యాప్తు

న్యూఢిల్లి, ఆగస్టు 11 (పి టి ఐ)

ఇటీవలి వరదల కాలంతో కేరళలోని ఇడిక్కి జిల్లాలో పెక్కుచోట్ల పర్వత పార్శ్వాలు విరిగి శిలాపాతం సంభవించడంపై దర్యాప్తు జరపడానికి కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషనరు చెందిన శ్రీ కె సి థామస్ నాయకత్వాన ఐదుగురు ఇంజనీర్లు, శాస్త్రవేత్తల బృందం సోమవారం ఇడుక్కి నుండి టవెండమ్‌కు పయనమైనారు

పడమటికనుమల దిగువనఉన్న ఇడిక్కి ఇటీవల కనీవినీ ఎరుగని వరదలకు శిలాపాతాలకు గురిఅయినది మిరియాలు, లవంగాలవంటి సుగంధ ద్రవ్యాల ఉత్పత్తికి ఖ్యాతిగాంచినది

కెనడా సహాయంతో నిర్మితమైన ఇడిక్కి జలవిద్యుదుత్పాదన కేంద్రాలు సురక్షితంగా ఉన్నటు వార్తలందినది అయితే పర్వత పార్శ్వాలు కూలిపోవడానికి జలవిద్యుదుత్పాదనకేగల సంబంధాలను గురించి నిపుణులు పరిశీలిస్తారు

శతాబ్దాంతానికి ప్రపంచ జనాభా రెట్టింపయ్యే సూచన

న్యూఢిల్లి, ఆగస్టు 11 (పిటిఐ)

ఈ శతాబ్దం చివరి 25 సంవత్సరాల కాలంలో ప్రపంచ జనాభా మరి మూడు వందల కోట్ల మేరకు పెరుగుతుంది అని జనాభా సమస్యల నిపుణులు హెచ్చరిక చేస్తున్నారు.

ఈనెలలో బుఖారెస్టులో జరగనున్న 140 దేశాల మహాసభ జనాభా సమస్యలను చర్చిస్తుంది ఈ మహాసభలో వివిధ దేశాల జనాభా గణాంక నిపుణులు, ప్రజాశాస్త్ర విధానాల నిర్దేశకులు, ఆర్థిక, సామాజికశాస్త్రవేత్తలు పాల్గొంటారు.

ఈనెల 19వ తేదీ నుండి 30వ తేదీ వరకు రుమేనియా రాజధానిలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన ఈ మహాసభ జరుగుతుంది. జనాభా పెరుగుదలను ప్రస్తుతపు 2 శాతం నుండి 1975 నాటికి 1.7 శాతానికి తగ్గించడానికి అవసరమైన చర్యలను గురించి ఈ మహాసభ చర్చిస్తుంది

ఈ మహాసభలో పాలొనే భారత ప్రతినిధి వర్గానికి ఆరోగ్య కుటుంబనియంత్రణ శాఖల మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నాయకత్వం వహిస్తారు. బుఖారెస్టు మహాసభలో భారతదేశం తరపున జారీ కానున్న పత్రికా ప్రకటన ఉన్నతాధికారుల కమిటీ రూపొందిస్తున్నది.

జనాభా పెరుగుదలపోకడలను మహాసభ పరిశీలిస్తుంది. జనాభా పెరుగుదల, ఆర్థిక, సామాజికాభివృద్ధి పరస్పర ప్రభావం గురించి మహాసభ చర్చిస్తుంది. ప్రపంచంలోగల సహజ వనరులు ఎంత పరిమితి మేరకు జనాభా మనుగడకు సరిపడగలవనే విషయంపై పరిశీలన జరుగుతుంది.

జనాభా పెరుగుదల ప్రస్తుతపుస్థాయిలో కొనసాగితే పక్షంలో పతి 35 సంవత్సరాలకు రెట్టింపు అవుతుందని సమితి నిపుణులు సిద్ధంచేసిన నివేదిక పేర్కొంటున్నది. ప్రస్తుతం ప్రపంచ జనాభా 390 కోట్లు.

1950 నుండి 20 సంవత్సరాల కాలంలో ప్రపంచ జనాభా 50 శాతం మేరకు పెరిగింది.

వర్తమాన దేశాలలో జనాభా 2పాయింట్ 4 శాతం వంతున పెరుగుతూ వచ్చింది. ఈ పరిస్థితుల దృష్ట్యా జననాల రేటును ఆ స్థాయిమేరకు తగ్గించాలని భారతదేశం సంకల్పించింది

తెలుగు భాషపై వరంగల్‌లో ప్రాంతీయ సదస్సు

వరంగల్, ఆగస్టు 11

తెలుగు భాషను రాష్ట్రంలో పాలన భాషగా, శాసనసభల, న్యాయస్థానముల భాషగా, అన్ని పాఠశాలలయందు విద్యాబోధనా భాషగా త్వరితగతిని అమలు పరచడం గురించి చర్చించడానికిగాను వరంగల్‌లో ఇటీవల రాజ్య భాషా ప్రచార సమితి, ఆంధ్రప్రదేశ్ విభాగ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షతన పుర ప్రముఖుల సమావేశము జరిగినది. ఈ అర్థబిందులో ప్రాంతీయ సదస్సును నిర్వహించుటకు సమావేశం నిశ్చయించినది.

ఇందుకొరకు, శ్రీ కందాళ చంద్రమౌళీశ్వరరావు అధ్యక్షులుగా, డాక్టర్ కె.సు ప్రసన్నాచార్యులు ప్రధాన కార్యదర్శిగా ఆహ్వాన సంఘము ఏర్పడినది. ఈ సందర్భములో ఈ సదస్సును, రెండు రోజులు నిర్వహించుటకు దర్బార్ గోష్ఠులలో పాలొనుటకు, తెలంగాణా అన్ని జిల్లాల నుండి ప్రతినిధులను ఆహ్వానించుటకు నిర్ణయింపబడినది.

ఈ సందర్భములో ప్రాంతీయసభల నిర్వహణములో తొడ్పడుటకు నాలుగు ఉపసంఘములు ఏర్పాటు చేయబడినవి.

మంథెన సమితి సమావేశం

మంథెన, ఆగస్టు 11

కన్నాలలో మంథెన సమితి సర్వసభ్య సమావేశము శ్రీ పి. కృష్ణమరావు అధ్యక్షతన జరిగింది. ఎరువుల పంపకము సులభ సాధ్యము చేయుటకు గాను సమితిలో ఎక్కువ మంది ఉద్యోగులను నియమించి రైతులకు సౌకర్యము కల్గించుటకు తీర్మానించారు. సమితిలో ఉత్తమ వ్యవసాయ దారుకు, ఉత్తమ మహిళామండలి ఉత్తమ యువజన సంఘము ఉత్తమ పాఠశాల, ఉత్తమ పోషణలకు పందరూపాయల బహుమతి వచ్చేజనవరి 26న బహుమతులు ఇచ్చుటకు ఏర్పాట్లు చేసారు.

ప్రకటన

ఇందుమూలమున తెలియజేయునది ఏమనగా ఆదిలాబాద్ జిల్లా యొక్క ఆబ్కారీ రుసుములు 1974-75 సం॥ కొరకు తేది 26-8-1974 నుండి 30-9-1974వరకు మొదటి పర్యాయము ఈ కింద తెలుపబడిన సలములలో వేలము జరుపబడును. మరియు తర్వాత జరుపబడు వేలము యొక్క తేదీలు స్థలము ఆయా స్థలములలో ప్రకటింపబడును.

క్రమ సంఖ్య	స్థలము పేరు	తాలూకా	వేలము తేది
1.	నిర్మల్	1 ఆదిలాబాద్	—
		2. బోథ్	
		3. భైంసా	26.8.1974
		4. ముధోల్	నుండి
		5. నిర్మల్	30-8-1974
		6. ఉట్నూర్	
2.	మంచిర్యాల్	7. ఆసిఫాబాద్	
		8. చెన్నూర్	3.9.74
		9. లక్షెట్టిపేట్	నుండి
		10. సిర్పూర్	4-9-1974

మిగతా విషయములు మొహతీమీమ్ అబ్కారీగారి కార్యాలయము ఆదిలాబాద్ నుండి తెలుసుకొనగలరు.

బి. ఓహట్కర్
ఎమ్ కామ్, ఎల్.ఎల్ బి
పి.ఏ.టు కలెక్టర్ (ఎక్సైజ్) ఆదిలాబాద్

భారతదేశంతో మైత్రికి అమెరికా ప్రాధాన్యం

ప్రధాని ఇందిరకు అధ్యక్షుడు ఫోర్డ్ సందేశం

వాషింగ్టన్, ఆగస్టు 11 (పి టి ఐ)

అమెరికా నూతన అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్ ప్రధాని ఇందిరాగాంధీకి సందేశం పంపారు. ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగించడానికి తాను ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన ఆ సందేశంలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని ఇందిరాగాంధీకి పంపవలసిందిగా ఈ సందేశాన్ని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్‌కు అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ నిన్న అందజేశారు.

నూతన ప్రభుత్వ హయాంలోకూడా అమెరికా విదేశాంగ విధానం సవ్యంగా కొనసాగుతుందని చెప్పడానికి వివిధ దేశాల రాయబారులను డాక్టర్ కిసింజర్ ఆహ్వానించారు. వారిలో భారత రాయబారి కూడా ఉన్నారు.

మరో వారంలోగా భారత రాయబారి అమెరికా నూతన అధ్యక్షుడు ఫోర్డ్‌ను కలుసు కొంటారు.

ప్రధాని ఇందిరాగాంధీకి ఫోర్డ్ వ్రాసిన లేఖ సరళిలోనే డాక్టర్ కిసింజర్ భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌కు మరోలేఖ పంపారు

భారతదేశంతో స్నేహ సంబంధాలను కొనసాగించడమేకాక పటిష్ఠం చేయాలని కూడా నూతన అధ్యక్షుడు కాంక్షిస్తున్నట్లు తెలుస్తున్నది

డాక్టర్ కిసింజర్‌తో భారత రాయబారి శ్రీ కౌల్ సమావేశం 20 నిముషాలసేపు జరిగింది. ఉభయదేశాలమధ్యసంబంధాలను పెంపొందించే కృషి నూతన ప్రభుత్వ హయాములో జరగగలదని కిసింజర్ తెలిపారు.

భారత ఉపఖండం పరిస్థితి గురించి కూడా వారు కుపంగా చర్చించారు.

అమెరికా విదేశాంగమంత్రిగాను జాతీయ రక్షణమండలి సభ్యుడుగాను కొనసాగించవలసిందన్న నూతన అధ్యక్షుని సూచనను అంగీకరించినందుకు డాక్టర్ కిసింజర్‌ను శ్రీ కౌల్ అభినందించారు.

సైప్రస్ రాజకీయ వివాద పరిష్కారావశ్యకత

సమితి కార్యదర్శి వాల్డేమ్ ప్రకటన

జనీవా, ఆగస్టు 11 (పి టి ఐ)

సైప్రస్‌లో సైనిక పరిస్థితి మెరుగుపడినా, రాజకీయ వివాదం ఇంకా కష్టంగానే ఉన్నదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్డేమ్ నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రకటించారు

సైప్రస్‌లో పోరాటం ఆగినదని ఎదో ఒక సూత్రం ప్రాతిపదికపై రాజకీయ పరిష్కారం కనుగొనడం అవసరమని ఆయన అన్నారు.

యుగోస్లావియాలో కార్ల అమ్మకం తగ్గుదల

పరపతి సౌకర్యాలపై ఆంక్షల ప్రభావం

బెల్ గ్రేడ్, ఆగస్టు 11 (పి టి ఐ)

యుగోస్లావియాలో కారధరలను తగ్గించినప్పటికి కొనడానికి ఎక్కువ మంది ముందుకు రావడంలేదు

ఇటీవలి కాలం వరకు ఇక్కడ కార్ల కోసం కొన్ని వారాలు, నెలలు వరకూపులు నిరీక్షించవలసి ఉండుండేది కాని ఇప్పుడు డబ్బు చెల్లిస్తే వెంటనే కారు ఇస్తారు. అమ్మకం బాగా తగ్గిపోయింది అమ్ముడు పోని కార సంఖ్య పెరిగి పోతున్నది

యుగోస్లావియాలో కేలా పెద్దకార సంస్థ "కేవేనా జాస్తావా" యేటా రెండు లక్షల 60 వేల కార్లను తయారు చేస్తుంది. ఇప్పుడు తమ వద్ద వేల కొలది కార్లు అమ్ముడు పోకుండా పడున్నాయని ఈ సంస్థ ప్రతినిధి చెప్పాడు.

టెలివిజను తయారుచేసే మరో సంస్థకు కూడా ఇదే సమస్య ఎదురైంది. టెలివిజన్ పెట్టు అమ్ముడు పోవడం లేదు.

కార్లు వినియోగంలో తయారీ లోపాలు తక్కువే అనప్పటికి పన్నులు, ఇంధనం, సర్వీసింగ్, ఇతర నిర్వహణ ఖర్చులు బాగా పెరిగాయి. కారును భరించడం కష్టమనే పరిస్థితి ఏర్పడింది.

నిజానికి అసలు సమస్య పరపతి సౌకర్యాలు లేకపోవడం.

యుగోస్లావియాలో కార్లు, టెలివిజన్ లాంటి అనేదేన వస్తువులను కొనడానికి ప్రజలు పరపతి సౌకర్యాల మీద ఆధారపడతారు. ఇటీవల ఈ సౌకర్యాలపై ఆంక్షలు విధించడంతో అమ్మకాలు తగ్గి

వెనుకబడిన వర్గాల స్వయకృషికి ప్రోత్సాహం

ప్రభుత్వ విధానంపై ముఖ్యమంత్రి వివరణ

వరంగల్, ఆగస్టు 11

ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ఆగస్టు 9వ తేదీన వరంగల్లులో వెనుకబడిన వర్గాలవారి సదస్సులో ప్రసంగిస్తూ ప్రభుత్వం అందజేసే సహాయంతోను, పరస్పర సహకారంతోను తమను తాము అభివృద్ధి పర్చుకోడానికి వీలుగా వెనుకబడిన వర్గాల ప్రజలకు సహాయపడడమే ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు. ఉన్నతవర్గాలవారు తమ మనస్తత్వాన్ని మార్చుకుని ప్రజలలో వచ్చే మార్పులకు అనుగుణంగా వ్యవహరించాలని ఉద్బోధించారు.

గీత పనివారల మహాసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఇంతవరకు కేటాయించిన 500 కల్లు దుకాణాలుగాక అదనంగా 500 కల్లు దుకాణాలను గీత పనివారల సంఘాలకు లాటరీ కేటాయించడం జరుగుతుందని అన్నారు మొత్తం 11000 దుకాణాలలో 2800 దుకాణాలు గీతపనివారల సంఘాలకు లాటరీకు ఇస్తామని ఆయన వెల్లడించారు

కాసన సభ్యుడు శ్రీ సుబ్బారావు అధ్యక్షత వహించారు

విద్యుచ్ఛక్తి మండలి పనివారల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పటిష్ఠమైన పారిశ్రామిక వ్యవస్థకు ముడిసరుకులతోపాటు విద్యుచ్ఛక్తి, బొగ్గు, నీరు లాంటి అవసరమని అన్నారు. వరంగల్లులో నీటి కొరత కారణంగా త్వరలోనే దిగువమానేరు పెద్దకట్టు పనిని చేపట్టి ఐదవ పడ్డాకి ఆమోదం తెలపాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు

సంవత్సరం యీ పాతికు నిమిత్తం [illegible] రు 50,000/- [illegible] జారు చేసినట్లు అయిన అన్నారు.

సభకు అధ్యక్షతవహించిన విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ జి రామారావు ప్రసంగిస్తూ యాజమాన్యంవారు ప్రతినిధులతో సంప్రదించిన తర్వాత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ యిచ్చారు

బంగ్లాదేశ్ వరదల్లో మరో 50 మంది మృతి

ఢాకా, ఆగస్టు 11 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌లో నదులు ఇంకా పొంగుతూనే ఉండి. వరదలలో మరో 50 మంది మరణించారు

ఇంతవరకు మృతుల సంఖ్య 1176కు పెరిగింది.

పోర్చుగల్ ప్రతిపాదనకు అంగోలా విముక్తి సంస్థ నిరాకరణ

కిన్షాసా, ఆగస్టు 11 (రాయిటర్)

అంగోలాకు స్వాతంత్ర్యం ఇచ్చే విషయమై పోర్చుగల్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను అంగోలా జాతీయ విమోచన సమితి తోసివేసింది పోర్చుగల్ ప్రభుత్వ ప్రతిపాదన అరాచకాన్ని సృష్టిస్తుందని విమోచన సమితి వ్యాఖ్యానించినట్లు బెల్ జాతీయసంస్థ పకటించింది

పోర్చుగల్ సైనిక ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం తొలుత పోరాట విరమణ జరుగుతుంది తర్వాత శ్వేతజాతుల వారితోనూ విప్లవ ఉద్యమ సంస్థల ప్రతినిధులతోనూ

లెబేసిడ్ 1000

మనుష్యులకు తక్కువ విషకరమై అన్ని చీడలను నివారించే నూతన కీటక సంహారిణి.



లెబేసిడ్‌ను స్ప్రేయర్లతోనూ మిస్టబ్లోయర్లతోనూ చల్లండి.

మంచి ఫలితాలను ప్రతి పర్యాయం పొందే కరపత్రాన్ని జాగ్రత్త పరిచి అందులో చెప్పిన ప్రకారం వాడండి.

లెబేసిడ్ పిరి, పేడుశనగ, మిరప, చెరకు, మామిడి, కూరగాయలు, ద్రాక్ష మొదలగు పంటలకు నష్టం కల్గించే కీటకాలను అమోఘంగా అరికడుతుంది.

ఇది జాగ్రత్త పడ్డ కీటక సంహారి.

నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

కొత్త విద్యార్థులను వేధించే ధోరణులపై ప్రధాని ఆందోళన

న్యూఢిలి ఆగస్టు 11 (పి టి ఐ)

హాస్టళ్ళలోకొత్తగాచేరేవిద్యార్థులనుహింసించే దురాగతాలపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆందోళన వ్యక్తం చేసారు హర్యానాలో సభ్యుడు శ్రీ సమర్ గుహ ఈవిషయం చెప్పారు శ్రీ గుహ మొన్న ప్రధాన మంత్రిని కలుసుకొని ఈ సమస్యను గురించి చర్చించారు కొత్తగాచేరే కుర్రాళ్ళను వేధించడమనే దురాగతాన్ని అరికట్టేటట్లు విద్యాశాఖవారు ఇన్ఫర్మేషన్ బ్యూరింగ్ సంస్థవారు, విశ్వవిద్యాలయాలకు లేఖలు వ్రాయాలని తాను ప్రధానమంత్రికి సూచించినట్లు శ్రీ గుహ పత్రికా విలేకరులకు చెప్పారు కొత్త విద్యార్థులకోసం ప్రత్యేక హాస్టళ్ళను ఏర్పాటు చేయాలనీ ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రతినిధులకు కూడా అవకాశం ఇచ్చి, పరుగుల విద్యా నేతలు, పారిమెంట్ సభ్యులతో కమిటీలను నియమించాలని తాను సూచించినట్లు కూడా శ్రీ గుహ తెలియజేసారు.

ఖాళ్ళ పదవులు విద్యార్థులు సంస్థలను వదలి పెట్టి వెళ్ళిపోయిన సందర్భాలు ఉన్నాయని చెప్తూ తరచుగా విద్యార్థుల వాసిన అనేక ఫిర్యాదులను ఆయన ప్రతికల వారికి చూపించారు.

People's Tutorial College

Gunfoundry Road, Hyderabad.
Phone No. 34936.

M.P. Inter (Science)

The Board of Secondary Education, Madhya Pradesh, Bhopal allows private candidates for its Intermediate Examination, in Science from all over India. Candidates who have passed S.S.C. or Matriculation examination in 1974 or earlier can appear at the Intermediate examination of the Board in March, '76. Compartmentally passed candidates and those who have scored less than 40% marks in Science are also eligible for this examination. *Classes for both theory and practicals in collaboration with Shri M. A. Ahmeds' Institute of Maths and Science are scheduled to commence on 19th August, '74.*

Join with confidence and be benefited by an Institute which has got to its credit 22 years of standing, experience and sincere service. The other courses for which classes are running in full swing are:

1. **Osmania Matric, Nov./Dec. 74.**
2. **A.P. Inter (Arts and Commerce) March. 75.**
3. **B.A. and B.Com. Parts I & II Nov./Dec. 74.**

* Postal tuition and affiliation is our speciality.
* Separate classes for boys, girls and employees in three different sessions.
* Course books available in our own book-stall.

Y. VITTAL RAO, M.A., Ph.d., B.Ed.
(PRINCIPAL)

గిడ్డంగుల నిర్మాణానికి తీసుకొన్న రుణాల వినియోగంలో అవకతవకలు

హైదరాబాద్, ఆగస్టు 11 (ఎ ఎన్ ఎన్)

రాష్ట్రంలోని కొమ్మిది సహకార మండలాలలోనూ 96 సహకార సంఘాలకు 120 గిడంగుల నిర్మాణం నిమిత్తం ఇచ్చిన ఆర్థిక సహాయంగురించి ప్రయోగాత్మకంగా జరిగిన తనిఖీలో కుతూహలకరమైన అనేక విశేషాలు బైటపడ్డాయి

1972-73 సంవత్సరపు ఆడిటర్ జనరల్ నివేదికలో ఈ విషయాలు పేర్కొన్నారు. 1956-57 సంవత్సరం నుండి 1972-73 సంవత్సరంలోగా 21 లక్షల 99 వేల రూపాయలను గిడంగుల నిర్మాణ నిమిత్తం మంజూరు చేసారు. ఇందులో 17 లక్షల 46 వేల రూపాయలను రుణాలుగానూ, తతిమ్మా 4 లక్షల 53 వేల రూపాయలను గ్రాంటుగానూ ఇచ్చారు

సమీక్షాకాలంవాటికి 18 గిడ్డంగుల నిర్మాణం ఇంకా పూర్తి కావలసిఉంది వీటి నిర్మాణం ఆరునెలల నుండి 10సంవత్సరాలవరకు ఆలస్యమైంది. జిల్లా పూర్తి కావలసినదశలోఉన్న గిడంగులకు ఇచ్చిన రుణం 2లక్షల 16వేలు. గ్రాంటుగా ఇచ్చిన మొత్తం 76 వేలు.

లక్షా 63వేల రుణం 56వేల గ్రాంటు పొందిన 11గిడంగుల నిర్మాణం 1973 ఆగస్టునాటికి ఇంకా అసలు మొదలు కాలేదు. నాలుగు సంఘాలు 8నుండి 5సంవత్సరాలవరకు పనిచేయలేదు కొందరు సంఘాలు దివాలా ఎత్తాయి. ఒకటి మూతపడింది. మొత్తం 91గిడంగులలోనూ 65 సరకులను నిల్వచేయడానికి ఉపయోగిస్తున్నారు. ఒకదానిలో ప్రాథమిక పాఠశాలను మరో దానిలో జిల్లాపరిషత్తు స్థానాన్ని నడుపుతున్నారు. 24గిడ్డంగులు ఖాళీగా పడున్నాయి

నాలుగైదు సంవత్సరాలు కరువు పీర్వడడంవల్ల, పరపతికీ, మార్కెటింగ్ సౌకర్యాలకూ సంబంధం ఉండేటట్టు సహకార సంఘాలు కృషి చేయకపోవడంవల్లా ఖాళీ గిడ్డంగులను ఉపయోగించక పోవడమనే పరిస్థితి ఏర్పడింది.

91 సహకార సంఘాలకు సంబంధించి వసూలు కావలసిన బకాయిల మొత్తం 6 లక్షల 85 వేల రూపాయల వరకు ఉంటుంది. ఇదిగాక వడ్డీగానీ, పెనాల్టీల మొత్తం గానీ 4 లక్షల రూపాయల వరకు వసూలు కావలసింది

దామ చలారు సహకార సంఘం అధ్యక్షుడు ఎల్క్రిస్టీ మోటారు కొనే నిమిత్తం హైదరాబాద్‌లోని ఒక సంస్థకు 12 వేల రూపాయలను చెల్లించాడు. నిజానికి ఆ గ్రామంలో అసలు విద్యుచ్ఛక్తి సౌకర్యమే లేదు.

హైదరాబాద్ జిల్లాకు శిశు సంక్షేమ మండలి

హైదరాబాద్, ఆగస్టు 11

హైదరాబాద్ జిల్లాలో శిశు సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకుగాను శిశు సంక్షేమ మండలిని నిర్వాటు చేసారు

జిల్లా కలెక్టర్ శ్రీ కె ఎస్. ఆర్ మూర్తి, ఇటీవల జరిగిన జిల్లా సమన్వయ సంఘ సమావేశంలో మాట్లాడుతూ పై విషయాన్ని తెలియ జేశారు.

గ్రామీణ పేదకుటుంబ నియంత్రణ ఆవశ్యకతను వివరించి వారు దానివైపు సుముఖులు కావడానికి యత్నించాలని ఆయన విసంఘ సిబ్బందికి సూచించారు

జిల్లా పంచాయితీ అధికారి మాట్లాడుతూ 18 వేల రూపాయల మేరకు లైసెన్సు వసూలైందనీ, మిగిలిన 29 వేల రూపాయలను రెండు నెలలో వసూలు చేస్తారని చెప్పారు

విస్తృతరహా నీటి పారుదల హరిజనులకు ఇళ్ళ స్థలాల పేకరణ బాకీల వసూళ్ళు, వైద్య, ఆరోగ్య కార్యక్రమాలను ఈ సమావేశంలో సమీక్షించారు.

ఆర్ లవర్స్ సంస్థ కార్యక్రమాలు వాయిదా

హైదరాబాదు, ఆగస్టు 11

నిన్న జరగవలసిన సాంస్కృతికి కార్యక్రమాలను 24వ తేదికి వాయిదా వేసినట్టు ఆర్‌లవర్స్‌సంస్థ తెలియజేసింది

హైదరాబాద్ వై ఎమ్ సి.ఏలలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి.

చౌక రకం ఇటుకలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పిటిఐ)

ఊకను ఉపయోగించి ఇటుకలు తయారుచేసే విధానాన్ని బోర్డ్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ లేబరేటరీ వారు కనుగొన్నారు

మట్టి తాక, సిమెంటు, కొన్ని రసాయనిక పదార్థాలు లేని ఇటుకల తయారీలో వాడతారు

బోర్డ్ ఆఫ్‌లో ఇటువంటి ఇటుకలతో మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన గోడ యిప్పటికీ చెక్కు చెదరకుండా ఉంది

చిన్నతరహా యిటు నిర్మించడానికి వీటిని ఉపయోగించవచ్చు. మట్టితో చేసిన యిటుకలకంటే ఇవి చౌకగా లభిస్తాయి. తేలికగా సులభంగా ఒక చోటును మరోచోటికి చేరవేయడానికి వీలుగా ఉంటాయి.

అక్కినేని అభిమానుల ద్వితీయ మహాసభ

హైదరాబాద్, ఆగస్టు 11

అక్కినేని అభిమాన సంఘాల ద్వితీయ అఖిల భారత మహాసభలు ఈ సంవత్సరం సెప్టెంబర్ 19 20 తేదీలలో రాజమండ్రిలో జరుగుతాయి మూడు దశాబ్దాలకు పైగా తెలుగు చిత్రసీమ తల్లికి సేవ చేసిన అక్కినేని కళాసేవకు రూపకల్పనగా ఒక పత్యేక అభినందన సంచిక విడుదల చేస్తున్నారు ఇందులో పరిశ్రమకు సంబంధించిన ప్రముఖుల వ్యాసాలు ఉంటాయి అభిమాన సంఘాల, అభిమానులు తమ వ్యాసములు, యస్. జ్యోతి ప్రకాశ్ కార్యదర్శి, ఏ. యస్ ఆర్. కిల్పరల్ అసోసియేషన్ 23-1-378 సులాన్‌పురా, హైదరాబాద్-500024 చిరునామాకు పంపుకోవచ్చు.

ఫొటోగ్రఫీ ప్రపంచ పోటీలో భారతీయునికి ప్రథమ బహుమతి

బొంబాయి, ఆగస్టు 11 (పిటిఐ)

అంతర్జాతీయ ఫొటో గ్రాఫిక్ పోటీలో అహమ్మదాబాద్‌కు చెందిన శ్రీ ఆనంద్ పి పటేల్‌కు ప్రథమ బహుమతి లభించింది

జర్మనీకి చెందిన ఆగ్ఫాగేవర్ట్ సంస్థ ఇంటర్‌నేషనల్ ఫొటో గ్రాఫిక్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీని నిర్వహించారు.

"మానవత్వంగల మానవుడు" అనే అంశంపై నిర్వహించిన ఈ ఫొటో గ్రఫీ పోటీలో శ్రీ పటేల్‌కు ప్రథమ బహుమతిగా 4500రూపాయల నగదు, 40సెం మీ ఎత్తైన ట్రోఫీ, ఒక మెడల్ సర్టిఫికెట్ లభించాయి

52దేశాలకు చెందిన 5వేల మందికి పైగా ఈ పోటీలో పాల్గొన్నారు. రష్యా, అమెరికా, కెనడా, దక్షిణ ఆఫ్రికా మలేసియా, లెబానన్‌దేశాలకు చెందిన అభ్యర్థులు కూడా ఈ పోటీలో ఉన్నారు

వచ్చేనెలలో నగర స్వాతంత్ర్యయోధుల సర్వసభ్య సమావేశం

ఆంధ్రభూమి ప్రతినిధి

సికిందరాబాద్, ఆగస్టు 11

నగర స్వాతంత్ర్యయోధుల సర్వసభ్య సమావేశం సెప్టెంబరులో జరిపేందుకు నిర్ణయించింది.

ఇందుకు శ్రీయుతులు డి శ్రీనివాస్, సాంబమూర్తి, ఎమ్ నరసింగరావు, వై రాజన్, ఏ అబ్బారావు, ఎ వి. సత్యనారాయణ సభ్యులుగా ఒక సభ్యుడిని ఏర్పాటు చేశారు.

స్వాతంత్ర్యయోధులకుటుంబాలకు పత్రిగూడలో ఇళ్ళ స్థలాలను కేటాయించాలని ముఖ్యమంత్రి కోరడానికి పై సభ్యులు సభ్యులకు ఈ సమావేశం సూచనలిచ్చింది.

స్త్రీ పురుషులకు బలమైన పెంపు కన్న ముందు లేక పెంపు తరువాత పిల్లలు సంభవించిన సందర్భాలు



బలహీనత లేక అలసట న్యాయులు గమనించి శ్రీ డా॥ దేశ్‌ముఖ్ పి జి ఎంఎస్‌ను సంప్రదించండి పూర్వయోగ సంపద పొందండి పురుషుల బలహీనతకు వెంటనే నివారణలతో చికిత్స చేయబడును. సమయం ఉదయం 8-00 నుండి 1-00 వరకు, సాయంత్రం 4-00నుండి 8-30 గంటలవరకు

రూప్ క్లినిక్

దిల్‌సుఖ్‌నగర్ పక్కన, మిదటిఅంతస్తు సుల్తాన్‌బజార్ రోడ్, హైదరాబాదు-అం. ప్ర

గమనిక: ఆదివారంమాత్రంతెరచియుండును.

చిత్రమైనది!

మెరిట్*

కుట్టు మిషన్‌కు నేనింకా వాయిదాలు చెల్లిస్తూనే ఉన్నాను... అయినా నెలకు సుమారుగా రూ.35/- ఆదాచేస్తున్నాను"

ఒక్క సింగర్ వారు మాత్రమే కుట్టు మిషన్లను సులభ వాయిదాలలో సమకూరుస్తున్నారు.
మీకు అత్యంత అనువైన పథకాన్ని ఎన్నుకోండి.
మీరు మెరిట్ కుట్టు మిషనుకు వాయిదాలు చెల్లిస్తూనే, కుట్టు పనులకేమీ చెల్లించక్కర్లేదు గనుక నెలకు సుమారుగా రూ. 35/- ఆదా చేసుకోవచ్చు కూడా.
సింగర్ వారి వద్ద వేలాది సులభ వాయిదాల పథకాలున్నాయి.
(వివరాలకు మీకు దగ్గరలోని సింగర్ షాపునుగానీ డీలర్‌నుగానీ సంప్రదించండి.



ప్రపంచానికే మేము కుట్టు పనినేర్పాము. ఇది లోక విదితమే.

సింగర్

* సింగర్ కంపెనీ వారి ట్రేడ్‌మార్కు

CHAITRA-SM-36-TEL

సింగర్ అమోదిత డీలర్లు:
(1) మెసర్స్ జి ఎమ్. పరూఖ్ అండ్ సన్స్, కోఠి సులానీబజార్, ఫోన్: 48480
శాఖలు: (1) సేఫ్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎదుట, గన్‌ఫౌండ్రీ, ఫోన్: 87520.
(2) నయాపూల్ లోపల హైదరాబాద్ ఫోన్ 5[illegible]
(3) మెసర్స్ జి పాపారావు అండ్ కంపెనీ
[illegible] రోడ్, సికింద్రాబాద్ ఫోన్: 76128.

(Jamshed)

ఆకాశవాణి

మంగళవారం 13-8-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ 6-00 వందేమాతరం 6-02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 పొలం పనులు 6-55 జంత్ర సమీకరణం 7-15 సంగీత శిక్షణ 7-30 సంగీత సుధ 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 చిత్రసీమ 8.20 వి ఎస్. లక్ష్మీరావు వయోలిన్ 9.00 సంస్కృతములో వారాలు 9.05 వార్తా ఉత్తరం 9-10 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05సంగీతసుధ 12.20 హిందీపాఠము 12.40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-25 పాడి.పంట 1-30 వనితావని 1.59 వాతావరణ సూచన 2-10 ఉన్నత పాఠశాలలకు 2-08 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా 6-30 ఎమ్. సీతారామానుజాచారి 6.05 ప్రాంతీయ వార్తలు 6-14 ఉర్దూలో వార్తలు 6.25 సాంఘిక పరిణామాలు 6-30 గ్రామసీమలు 6.55 మాటామంతి 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 సిద్ధసమాధానం 7 45 గీతమాలిక 8.00 నాటిక 8-30 సంగీత సుధ 9-15 వాద్య గోష్ఠి 9.50 జాతీయ కార్యక్రమంపై వ్యాఖ్యానం 9-45 విల్మ్‌టూన్లు 10.00 ఎమ్ సీతారామానుజాచారి 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ 5-30 వందేమాతరం, మంగళధ్వని 5-40 తుక్కారిలాల శిరోమణి యువతాళి 7.05 లలిత సంగీతం 7.20 ముఖాముఖి 7.30 చిత్రసీమ 7.50 విద్యార్థి లోకం 8-10 ఎమ్ వి లక్ష్మీదేవి: సినిమా పిల్లగానే 9.00 నియాజ్ అహమద్‌ఖాన్ తయ్యగళం 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ 1-45 వాద్య సంగీత 2-00 పిల్లగానే 2-20 పిల్లగానే 2-30 స్త్రీలకు 3.02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా యువతాళి 5-30 హిందూస్థానీ సంగీతం 5-45 చిత్రసీమ 6-10 రంగు తరంగ 6-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు ఇచ్చు 6-50 పిల్లగానే 7-05 కర్ణాటక సంగీతం 7.35 పాశ్చాత్యసంగీతం 7-50 కిరాతార్జునీయం 8-05 అజీజ్ బాహిందీ సాహిత్య నయీ కవిత ప్రసంగం హిందీ 8-15 రేడియో నాటిక ప్రసారం 8.35 హైదరాబాద్‌లో పేరు 9.00 నియాజ్ అహమద్ ఖాన్ తయ్యబ్ అహమద్‌ఖాన్ 9-30 సరింగ్ ఇన్ధాలో కార్యక్రమం 10-30 ప్రసార సమాప్తి

వనపర్తిలో తీవ్ర నీటి ఎద్దడి

(ఆంధ్రభూమి విలేకరి)

వనపర్తి, ఆగస్టు 11

వర్షాలు లేని కారణంగా వనపర్తిలో మంచినీటి కొరత ఏర్పడింది

ఈ గ్రామ జనాభా ఇరవై వేల వరకు ఉంటుంది. గ్రామ పంచాయితీ ప్రస్తుతం ఎంతో కష్టంతో గ్రామ ప్రజలకు ఒక్కపూట నీటిని సంపాదించి చేయకలుగుతున్నది

గ్రామ సర్పంచ్ శ్రీ ఎ. బాలకృష్ణ ఈ విషయాన్ను వివరిస్తూ ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

అక్కడ నిత్యావసర వస్తువులు కీకటి బజారులోకి వెళ్ళి పోతున్నాయని కూడా ఆయన చెప్పారు

వనపర్తి పంచాయితీని మున్సిపాల్టీగా మార్చాలని అయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

వచ్చే అక్టోబర్‌లో కిసింజర్ భారత దేశ పర్యటన

వాషింగ్టన్, ఆగస్టు 11 (యు పి ఐ)

అమెరికా ప్రభుత్వంలో మార్పులువచ్చినప్పటికి కూడా తోడత తంపెదనట్లుగా భారత, పాకిస్తాన్, బంగాదేశ్‌లలో విదేశాంగ మంత్రి పర్యటిస్తారు

భారత, పాకిస్తాన్ రాయబారులను పిన్నకలుసుకున్నప్పుడు డాక్టర్ కిసింజర్ ఈ విషయం తెలిపారు

నగరంలో ప్రప్రథమంగా ఓరియంటల్ హైస్కూల్ ప్రారంభోత్సవం

ఆంధ్రభూమి ప్రతినిధి

సికిందరాబాద్, ఆగస్టు 11

మున్నాలాల్ భారతి ట్రస్ట్ ఫండ్ సంస్థ ఆధ్వర్యంలో ఇక్కడ స్థాపించిన ఓరియంటల్ హైస్కూలుకు ప్రొఫెసర్ అందవల్లి లక్ష్మీరంజనం విద్య ప్రారంభోత్సవం చేశారు

అంటనగరాలలో ఓరియంటల్ హైస్కూలు స్థాపించడం ఇదే ప్రథమం

శ్రీ సిద్ధాంతి కృష్ణయ్య ఈ హైస్కూలుకు హెడ్‌మాస్టర్‌గా నియమితులైనారు

ప్రస్తుతం ఈ హైస్కూలులో 5, 6 7 తరగతులు మాత్రం ఉంటాయి సంస్కృతంతోబాటు ఇంగ్లీషు లెక్కలు, సామాన్య శాస్త్రం, సామాజిక శాస్త్రం, తెలుగు, హిందీ ఇత్యాది విషయాలు కూడా బోధిస్తారు.

Printed by K. K. Pattabhiram, B.A. for the Proprietors of The Deccan Chronicle Press 16, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nanda gopal, L.M.E.E. Editor Gore Sastry

లాసా
టీ పౌడర్ లో
లంసా
చాకొలెట్ లో
ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి
మళ్ళీ మళ్ళీ పెట్టండి



నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.

ఇస్త్రీ చేయడానికి ట్రైచేయండి!

SISTA'S-MICO-3073 TL

ఫ్యాక్టరీ కోసం!
స్పార్క్ ప్లగ్
ఆటో బ్యాటరీలు బ్యాటరీలు



MICO
LICENCE BOSCH

అనుమతి పొందిన డీలర్:
ప్యారమౌంట్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్
ఆర్. పి. రోడ్, సికింద్రాబాద్ మరియు
నాపెల్ రోడ్, హైద్రాబాద్.

101

GOOD LOOKERS



AJIT GLASS

Ajit Glass creates beauties in glassware. Bottles, jars, containers . . . in artistic shapes and designs, for every type of product and industry. Each a beautiful idea in glass packaging . . . conceived and designed to lend your product instant eye-appeal . . . with the look that always commands a second look.

AJIT GLASS WORKS PVT. LTD.
Factory: Swami Vivekananda Road, Jogeshwari, Bombay-60. Phone: 572293 (2 lines)
Office: 99, Mohamedali Road, Bombay-3. Phone: 324702

AJIT

beros-AG-13